
అధ్యక్షులు థామస్ ఎస్. మాన్సన్



# నేను నిన్ను ప్రేమించినట్లుగా

కొన్ని సంవత్సరాల క్రితం, లూయిస్ అనే పేరుగల ఒక స్నేహితుడు తన మంచితనము, మృదువుగా మాట్లాడే తల్లి గురించి నాకు వివరించాడు.

ఆమె చనిపోయిన తరువాత, ఆమె ఆర్థికమైన ఆస్తిని తన కుమారులకు విడిచిపెట్టలేదు కాని బదులుగా మాదిరియందు, త్యాగమందు, విధేయతయందు ఐశ్వర్యము యొక్క సంపదను వదలింది.

అంత్యక్రియల ప్రశంసలు మాట్లాడబడి మరియు సమాధి వద్దకు విచారకరమైన ప్రయాణము చేయబడిన తరువాత, ఎదిగిన కుటుంబము తల్లి వదిలి వెళ్ళిన కొన్ని వస్తువులను క్రమబద్ధీకరించారు. వాటిలో, ఒక నోటు మరియు ఒక తాళమును లూయిస్ కనుగొన్నాడు.

ఆ నోటు సూచించింది, మూల పడకగదిలో, నా దుస్తులున్న పెట్టె క్రింద సొరుగులో, ఒక చిన్న పెట్టె ఉన్నది. అది నా హృదయపు నిధిని కలిగియున్నది. ఈ తాళము ఆ పెట్టెను తెరచును.

వారి తల్లి తాళపు చెవి మరియు తాళము వేయుటకు తగినంత విలువైనది ఏమున్నదో అందరూ ఆశ్చర్యపడ్డారు.

అది ఉంచబడిన స్థలము నుండి తీసివేయబడింది మరియు తాళపు చెవి యొక్క సహాయముతో జాగ్రత్తగా తెరవబడింది.

లూయిస్ మరియు ఇతరులు పెట్టెలో ఉన్న వస్తువులను పరిశీలించిన తరువాత, వారు ప్రతి బిడ్డ యొక్క పేరు మరియు పుట్టిన తేదితో, ప్రతి బిడ్డ యొక్క ఫోటోను కనుగొన్నారు. తరువాత లూయిస్ ఇంటిలో చేయబడిన వేలేంటైన్ బయటకు తీసాడు.

వచ్చిరాని, చిన్న బిడ్డ చేతి రాతలో, దానిని అతడు తన స్వంత దానిగా గుర్తించాడు, అతడు 60 సంవత్సరాల క్రితము తాను రాసిన మాటలను గుర్తించాడు: “ప్రియమైన అమ్మా, నేను నిన్ను ప్రేమిస్తున్నాను.”

హృదయాలు కనికరముగా, స్వరములు నెమ్మదిగా అయినవి, మరియు కళ్ళు చెమ్మగిల్లాయి. అమ్మ యొక్క నిధి తన నిత్య కుటుంబము. దాని బలము "నేను నిన్ను ప్రేమిస్తున్నాను," దానిపై ఆధారపడియున్నది.

నేటి ప్రపంచములో, అటువంటి ప్రేమ యొక్క గట్టి పునాది గృహములో కంటె ఎక్కువగా ఎక్కడా అవసరము లేదు. వారి కుటుంబ జీవితములో ప్రేమను ముఖ్యభాగముగా చేసుకొన్న కడవరి దిన పరిశుద్ధుల గృహాలలో కంటె ఎక్కువగా ఆ పునాది యొక్క మాదిరులను లోకము ఎక్కడా కనుగొనలేదు. రక్షకుడైన యేసు క్రీస్తు యొక్క శిష్యులని చెప్పుకొను మనకు, ఆయన ఈ చాలావరకు చేరుకొనే సూచనను ఇచ్చారు:

"మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను: నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరి నొకరు ప్రేమింపవలెను.

"మీరు ఒకనియెడల ఒకడు ప్రేమగల వారైన యెడల దీనిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురనెను."[1]

మనము ఒకరినొకరు ప్రేమించుకొనవలెనను ఆజ్ఞను పాటించిన యెడల, అనుదిన పరస్పర చర్యలందు మన ప్రేమను చూపుతూ, కనికరము మరియు గౌరవముతో ఒకరినొకరం ఆదరించుకోవాలి.

ప్రేమ ఒక దయగల మాట, ఒక ఓపికగల జవాబు, ఒక నిస్వార్ధమైన చర్య, ఒక గ్రహించే చెవి, ఒక క్షమించే హృదయమును ఇచ్చును. మన సహవాసములన్నిటిలో, ఇవి మరియు మిగిలిన అటువంటి చర్యలు మన హృదయాలలోని ప్రేమను రుజువు చేయుటకు సహాయపడును.

అధ్యక్షులు గార్డన్ బి. హింక్లీ (1910-2008) గమనించారు: "ప్రేమ . . . . ఇంద్రధనస్సు ముగింపులో బంగారపు కుండ. అయినప్పటికిని అది ఇంద్రధనస్సు ముగింపు కంటె ఎక్కువైనది.

ప్రేమ ఆరంభములో కూడ ఉన్నది, మరియు దానినుండి ఉదయించు అందము తుఫాను దినము ఆకాశములో తోరణాలుగా ఉండును.

ప్రేమ భద్రత దానికోసం పిల్లలు ఏడుస్తారు, యువత ఆపేక్షించును, వివాహ బంధములను అతికించేది, మరియు గృహములో నాశనకరమైన ఘర్షణను ఆపగల చమురు, అది పెద్ద వయస్సులో శాంతి, మరణము గుండా ప్రకాశించు నిరీక్షణ యొక్క సూర్యకాంతి.

కుటుంబము, స్నేహితులు, సంఘము, మరియు పొరుగువారితో వారి సహవాసములందు దానిని ఆనందించు వారు ఎంత గొప్పవారు."[2]

సువార్త యొక్క ముఖ్యమైన సారము ప్రేమ, మానవ ఆత్మ యొక్క ఘనమైన లక్షణము.

దెబ్బతిన్న కుటుంబాలు, అనారోగ్యకరమైన సమాజములు, మరియు జబ్బుపడిన రాజ్యముల కొరకు నివారణ ప్రేమ.

ప్రేమ ఒక చిరునవ్వు, ఒక సంజ్ఞ, ఒక దయగల మాట, మరియు ఒక పొగడ్త.

ప్రేమ త్యాగము, సేవ, మరియు నిస్వార్ధము.

భర్తలు, మీ భార్యలను ప్రేమించుము. వారిని మర్యాద మరియు ప్రశంసతో వారిని ఆదరించుము.

సహోదరిలారా, మీ భర్తలను ప్రేమించుము. వారిని గౌరవము మరియు ప్రోత్సాహముతో ఆదరించుము.

తల్లిదండ్రులారా, మీ పిల్లలను ప్రేమించుము. వారి కొరకు ప్రార్థించుము, వారికి బోధించుము, మరియు వారికి సాక్ష్యమియ్యుము.

పిల్లలారా, మీ తల్లిదండ్రులను ప్రేమించుము. వారికి గౌరవమును, కృతజ్ఞతను, మరియు విధేయతను చూపుము. క్రీస్తు యొక్క శుద్ధమైన ప్రేమ లేకుండా, మోర్మన్ సలహా ఇచ్చును, "(మనము) ఏమియు కాము."[3]

"ఆయన కుమారుడైన యేసు క్రీస్తు యొక్క నిజమైన శిష్యులైన వారందరి పైన ఆయన ఉంచిన ఈ ప్రేమతో మీరు నింపబడవలెనని, మీరు దేవుని యొక్క కుమారులు కావలెనని, కావున ఆయన ప్రత్యక్షమైనప్పుడు, మనము ఆయన వలె, ఉండునట్లు, హృదయము యొక్క సమస్త శక్తితో తండ్రికి ప్రార్ధన చేయుడి"[4] అనిన మోర్మన్ యొక్క సలహాను మనము అనుసరించాలని నా ప్రార్ధన.

**వివరణలు**

1. యోహాను 13:34--45
2. Gordon B. Hinckley, "And the Greatest of These Is Love," *Ensign,* Mar. 1984, 3.
3. మొరోనై 7:46; 44 వచనము కూడా చూడుము.
4. మొరోనై 7:48

## ఈ సందేశము నుండి బోధన

క్రీస్తు వంటి నిజమైన ప్రేమను, ప్రత్యేకంగా గృహములో రుజువు చేయుట యొక్క ప్రాముఖ్యతను అధ్యక్షులు థామస్ ఎస్. మాన్సన్ మనకు బోధిస్తున్నారు. కుటుంబముగా కూడుకొని, ఒకరినొకరి పట్ల ప్రేమను ఎక్కువగా చూపగల విధానాలను చర్చించుటకు ఆలోచించుము. ఆ ఉపాయములలో ఏదైన ఒకటి ఎంపిక చేసి మరియు ఒక కుటుంబముగా సాధించుటకు ప్రణాళికలు చేయుటకు వారిని మీరు ప్రోత్సహించవచ్చు. ఉదాహరణకు, కుటుంబ సభ్యులు ప్రతీవారము మరొక కుటుంబ సభ్యునికి రహస్యమైన చర్యను చేయుటకు కోరవచ్చు. వారి లక్ష్యమును చేరుకొనుటకు ప్రయాసపడుట వారి గృహములో ప్రేమ వృద్ధి చేసిందో ప్రతిఫలించమని వారిని తరువాత మీరు అడగవచ్చు.

## యువత

# శాంతి కొరకు ప్రార్థన

శారా టి. చేత

నా తల్లిదండ్రులు సంఘము తరువాత సమావేశాలకు తరచుగా హాజరయ్యేవారు, మరియు నేను నా ముగ్గురు చిన్న తమ్ముళ్ళను చూసేదాన్ని మరియు వాళ్ళు తరచుగా కోపగించుకొని మరియు ఆకలిగా ఉన్నప్పటికిని వారు భోజనము తయారు చేయుటకు సహాయపడేదాన్ని.

సాధారణంగా వాళ్ళు గొడవ ప్రారంభిస్తే, చిన్న సమస్యను నేను త్వరగా పరిష్కరించేదాన్ని. కాని కొన్నిసార్లు ఒక గొడవ ప్రారంభమైతే అది కష్టము ఎందుకనగా నేను ఆందోళన చెందేదాన్ని.

ఒక మధ్యహ్నము, మా తమ్ముళ్ళకు ప్రత్యేకంగా అస్సలు పడలేదు. కనుక నేను నా స్వంత భోజనం చేసుకొని, మాట్లాడటం మానేసాను.

చివరికి, నేను ప్రకటించాను, "నేను ప్రార్థన చేసుకుంటాను. దయచేసి ఒక నిముషం మనము మౌనంగా ఉందామా?"

ఒకసారి వాళ్ళు కుదుటపడిన తరువాత, నేను ఆహారముపై దీవెన కొరకు అడిగాను. ప్రార్థన ముగించక ముందు నేను, "సమాధాన కర్తలుగా ఉండుటకు దయచేసి మాకు సహాయపడుము," అని చేర్చాను.

మొదట, వాళ్ళు విననట్లు కనబడ్డారు మరియు మరలా గొడవ ప్రారంభించారు. నేను చిరాకు పడ్డాను కాని నాకు సాధ్యమైనంత ప్రేమగా, నెమ్మదిగా ఉండాల్సిన అవసరమున్నదని తెలుసు ఎందుకనగా ఇప్పుడే నేను శాంతి కొరకు ప్రార్థన చేసాను.

ఒక నిముషము తరువాత, నేను చాలా నెమ్మదిగా భావించాను. నేనేమి చెప్పకుండా తిన్నాను మరియు చివరికి బాలురు పోట్లాడటం ఆపేసారు. నేను అనుభవించిన శాంతి ఒక సాధారణమైన ప్రార్థనకు జవాబని నేను గ్రహించాను. నేను సమాధాన కర్తగా ఉండాలని నేను ప్రార్థించాను, మరియు అరవాలనే చాలా శోధింపబడినప్పుడు నెమ్మదిగా ఉండటానికి నా పరలోక తండ్రి నాకు సహాయపడ్డారు. ఆయన మనకు నిజముగా శాంతిని ఇస్తాడని నాకు తెలుసు.

*అమెరికా, ఆరిజోనాలో రచయిత నివసించును.*

## పిల్లలు

# నిజమైన సంపద

ఒక ప్రత్యేకంగా విలువైన పెట్టెను కలిగియున్న ఒక తల్లి గురించి ఒక కథను అధ్యక్షులు మాన్సన్ చెప్పారు. ఆమె పిల్లలు ఆ పెట్టెను తెరచి, వారి ఫోటోలను చూసారు. ఆ తల్లి యొక్క సంపద తన కుటుంబమే. నిజమైన సంపద బంగారము లేక నగలు కాదు. మీరు ఎవరిని ప్రేమిస్తున్నారు? వారి ఫోటోతో ఒక విలువైన పెట్టెను లేక పెట్టె లోపల వారి పేర్లతో గీయుము.

© 2016 by అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము: 6/16. అనువాద ఆమోదము: 6/16. ప్రథమ అధ్యక్షత్వము సందేశము, ఫిబ్రవరి 2017 యొక్క అనువాదము. Telugu 97922 421

# క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తము దేవుని యొక్క ప్రేమకు నిదర్శనము

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

ప్రార్థనాపూర్వకంగా ఈ విషయమును చదువుము మరియు దేనిని పంచుకోవాలో తెలుసుకొనుటకు ప్రేరేపణ కొరకు వెదకుము.

మనము అమర్త్యమును మరియు నిత్య జీవము కొరకు సాధ్యతను కలిగియుండునట్లు, మన పరలోక తండ్రి తన అద్వితీయ కుమారుని ఇచ్చారని, గ్రహించుట మన కొరకు దేవుని యొక్క అంతములేని మరియు గ్రహింపశక్యము కాని ప్రేమను అనుభవించుటకు మనకు సహాయపడును.

మన రక్షకుడు కూడా మనల్ని ప్రేమిస్తున్నాడు.

“క్రీస్తు యొక్క ప్రేమ నుండి మనల్ని ఎవరు వేరు చేస్తారు?

“క్రీస్తు ప్రేమ నుండి మనలను ఎడబాపు వాడెవడు శ్రమయైనను బాధయైనను హింసయైనను కరవైనను వస్త్రహీనతయైనను ఉపద్రవమైనను ఖడ్గమైనను మనలను ఎడబాపునా.

“మరణమైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైనను ఉన్నవియైనను రాబోవునవియైనను అధికారులైనను ఎత్తయినను లోతైనను సృష్టింపబడిన మరి ఏదైనను, మన ప్రభువైన క్రీస్తు యేసునందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాప నేరవని రూఢిగా నమ్ముచున్నాను” (రోమా 8:35, 38—39).

యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తమును గూర్చి ఎల్డర్ డి. టాడ్ క్రిస్టాఫర్సన్ చెప్పారు. “గెత్సేమనేలో రక్షకుని యొక్క బాధ మరియు సిలువపై ఆయన వేదన మనపై ఉన్న న్యాయపు అక్కరలను తీర్చుట ద్వారా పాపము నుండి మనల్ని విడిపించును.

పశ్చాత్తాపపడిన వారికి ఆయన కనికరమునిచ్చును మరియు క్షమించును.

మనము అన్యాయముగా భరించు ఏ బాధ కోసమైనా స్వస్థపరచుట మరియు నష్ట పరిహారమిచ్చుట ద్వారా ఋణపడియున్న న్యాయమును యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తము తృప్తిపరచును.

“ఏలయనగా ఇదిగో, ఆయన మనుష్యులందరి యొక్క

బాధలను అంతేకాకుండా, ఆదాము కుటుంబమునకు చెందిన పురుషులు, స్త్రీలు మరియు పిల్లలు, జీవించు ప్రతి ప్రాణి యొక్క బాధలను అనుభవించును' (2 నీఫై 9:21; ఆల్మా 7:11—12 కూడా చూడుము).[1]

క్రీస్తు "యరచేతుల మీదనే (మనల్ని ) చెక్కియున్నాడు" (యెషయా 49: 16).

ఉపశమన ప్రధాన అధ్యక్షురాలు లిండా కె. బర్టన్ అన్నారు, "ఆ ప్రేమ యొక్క మహోన్నతమైన చర్య మన పాపములు, మన హృదయవేదనలు, మరియు మన వ్యక్తిగత జీవితాలలో అన్యాయముగా కనబడిన సమస్తము కొరకు బాధపడుటకు, ఆయన తన అద్వితీయ మరియు పరిపూర్ణుడైన కుమారుని పంపుటకు తగినంతగా మనల్ని ప్రేమించిన మన పరలోక తండ్రికి కృతజ్ఞత తెలుపుటకు వినయముగల ప్రార్థనయందు మనలో ప్రతిఒక్కరం మోకరించుటకు పంపవలెను."[2]

## అదనపు లేఖనాలు మరియు సమాచారము

యోహాను 3:16: 2 నీఫై 2:6—7, 9; reliefsociety.lds.org

### వివరణలు


1. D. Todd Christofferson, "Redemption," *Liahona,* May 2013, 110.
2. Linda K. Burton, "Is Faith in the Atonement of Jesus Christ Written in Our Hearts?" *Liahona,* Nov. 2012, 114.


## దీనిని భావించుము

దేవునికి మరియు మన రక్షకుని యొక్క ప్రాయశ్చిత్తము యొక్క వరము కొరకు యేసు క్రీస్తుకు మన కృతజ్ఞతను మరియు ప్రేమను మనము ఎలా వ్యక్తపరచగలము?

© 2016 by అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము: 6/16. అనువాద ఆమోదము: 6/16. దర్శించి బోధించు సందేశము, ఫిబ్రవరి 2017 యొక్క అనువాదము. Telugu 97922 421